సాక్షి ప్రకాశం
బుధవారం : 31 : మే : 2023



మృత్యు 'వీచిక'
మోటారు సైకిల్ అదుపు తప్పి ఎదురుగా వస్తున్న ఇసుక లారీని ఢీకొనడంతో ఇద్దరు చిన్నారులు మృత్యువాతపడిన ఘటన పెద్దారవీడు సమీపంలో చోటుచేసుకుంది. - 8లో..



సాంకేతికతతో వేగంగా దర్యాప్తులు
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తులు వేగంగా పూర్తిచేయాలని ఎస్పీ మలికాగర్గ్ సూచించారు. - 8లో..

గరిష్టం/కనిష్టం
41 /28

వాతావరణం
ఆకాశం నిర్మలంగా ఉంటుంది. ఉక్కపోతగా ఉంటుంది. వడగాలులు వీస్తాయి. పగటి ఉష్ణోగ్రతలు అధికం.

న్యూస్‌రీల్

నిమ్జ్ భూములను పరిశీలించిన జేసీ శ్రీనివాసులు



ప్రతిపాదిత నిమ్జ్ భూముల మ్యాప్‌ను పరిశీలిస్తున్న జేసీ కే.శ్రీనివాసులు

పామూరు: మండలంలో ఏర్పాటుచేయ తలపెట్టిన నిమ్జ్ ప్రతిపాదిత భూములను జాయింట్ కలెక్టర్ కే.శ్రీనివాసులు మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాలకొండాపురం వద్ద భూములను పరిశీలించిన జేసీ పామూరు, పీసీపల్లి మండలాల్లో నిమ్జ్‌కు కేటాయించిన 12 వేల ఎకరాలకుపైగా భూముల వివరాలపై కనిగిరి ఆర్డీవో తోట అజయ్‌కుమార్, పామూరు, పీసీపల్లి తహసీల్దార్లతో చర్చించారు. నిమ్జ్ భూసేకరణకు సంబంధించి ఆరు గ్రామాల్లో వివరాలు, ప్రభుత్వ, ప్రైవేటు, ఇతర భూములపై చర్చించారు. అదేవిధంగా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమయ్యే నీటి వసతిపై ఆరా తీశారు. నిమ్జ్ ప్రాంతానికి వెలిగొండ రిజర్వాయర్, రాళ్లపాడు ప్రాజెక్టుల దూరం నీటి కనెక్టివిటీపై వివరాలు సేకరించారు. అదేవిధంగా నిమ్జ్ ప్రాంతానికి రోడ్ కనెక్టివిటీ సదుపాయం గురించి అడిగిన జేసీకి ప్రతిపాదిత నిమ్జ్‌ప్రాంతం వద్ద నుంచి వెళ్తున్న 167బి జాతీయ రహదారితోపాటు ఇదే రహదారికి సీఎస్‌పురం మండలంలో బెంగళూరు, కడప, విజయవాడ (బీకేవీ) రోడ్ జెంక్షన్ కనెక్టివిటీ కూడా ఉందని వారు జేసీకి వివరించారు. నిమ్జ్‌కు కేటాయించిన భూముల మ్యాప్‌ను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ వెంట తహసీల్దార్లు మిడసల జ్వాలా నరసింహం, బీఆర్ ఎల్‌వి.ప్రసాద్, ఆర్‌ఐ నరగా ప్రవీణ్, సర్వేయర్ రమణయ్య, వీఆర్‌వో నరసయ్య, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

సంక్షేమ పాలనకు..సంబరాలు



వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి, జంకె వెంకటరెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ తదితరులు



యర్రగొండపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు అయిన సందర్భంగా మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు చేశారు. కేకులు కట్ చేసి, బైక్ ర్యాలీలు నిర్వహించి, వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

- 8లో

ఉరిమిన వరుణుడు

- జిల్లావ్యాప్తంగా ఈదురుగాలులతో జోరువాన
- రెండుచోట్ల పిడుగులుపడి ఇద్దరు మృత్యువాత
- నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

ఒంగోలు సబర్బన్: జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల మంగళవారం ఈదురు గాలులతో జోరువాన కురిసింది. నిన్నటి వరకు మండుటెండలతో జనాలు బయటకు రావటానికే భయపడ్డారు. ఈ వర్షంతో వాతావరణం కొంత చల్లబడింది. ఈదురు గాలులకు బలహీనంగా ఉన్న చెట్లు, పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఒంగోలు నగరంలో మధ్యాహ్నం అకస్మాత్తుగా మబ్బులుపట్టి ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో గంటకుపైగా భారీ వర్షం పడింది. పిడుగులు పడి నాగులుప్పలపాడు మండలం చదలవాడ ఎస్సీ కాలనీకి చెందిన ఎద్దు వెంకటరవణమ్మ (46), పేర్నమిట్ట పరిధిలోని 43వ డివిజన్ గణపతి నగర్ సమీపంలో మేకల కాపరి పులి రాము (54) అక్కడికక్కడే మృతిచెందారు. అతనితో పాటు నాలుగు మేకలు, పెంపుడు కుక్క కూడా మృత్యువాత పడ్డాయి. ముండ్లమూరు మండలంలోని పలు గ్రామాల్లో 11 కేవీ విద్యుత్ స్తంభాలు, సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమయ్యాయి.



ఒంగోలు బస్టాండ్ సర్కిల్‌లో రోడ్డుపై నిలచిన వర్షపునీరు

మొత్తం మీద 45 విద్యుత్ స్తంభాలు దెబ్బతిని వైర్లు తెగిపడ్డాయి. ఫలితంగా కొంతసేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. హనుమంతునిపాడు, పీసీపల్లి మండలాల్లోనూ ఉరుములు మెరుపులతో ఓ మోస్తరు వర్షం కురిసింది. కొండపి మండలం పెదకండ్లగుంట ఎస్సీ కాలనీ సమీపంలో 11 కేవీ విద్యుత్ స్తంభం నేలకొరిగింది. టంగుటూరు నుంచి కొండపికి వచ్చే విద్యుత్ సరఫరా 33 కేవీ లైన్ జమ్ములపాలెం గ్రామంలోని పొలాల్లో తెగిపడింది. దీంతో కొండపి మండలంలో కొన్ని గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జిల్లా పశ్చిమ ప్రాంతంలోనూ పలుచోట్ల వర్షం పడింది.

ప్రభుత్వ నగదును వెంటనే జమ చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ దినేష్ కుమార్



వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న, కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు అర్బన్: సచివాలయాల్లో సర్వీసులకు సంబంధించిన నగదును ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి జమచేయాలని, ఓటీఎస్ నగదును 24 గంటల్లో ప్రభుత్వానికి చెల్లించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులతో వివిధ అంశాలపై వీడియో సమావేశం నిర్వహించారు. దీనిలో కలెక్టర్ మాట్లాడుతూ హెచ్‌సీఎల్, టెక్‌బీ కార్యక్రమానికి సంబంధించి ఇంటర్మీడియెట్ 2023లో 75 శాతం, 2022లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులను గుర్తించి సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. వారికి జూన్ 15వ తేదీ పరీక్ష నిర్వహించి అర్హత పొందిన వారికి హెచ్‌సీఎల్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. 18 నుంచి 30 సంవత్సరాల లోపు చదువుకుని ఖాళీగా ఉన్న వారిని గుర్తించి స్కిల్ హబ్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల వివరాల సర్వే వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయాల ఉద్యోగులు ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలన్నారు. సర్వీసులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించి నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలన్నారు. అనుమతులు పొంది ప్రారంభించని నిర్మాణాలు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తాగునీటి సరఫరా బిల్లులను అప్‌లోడ్ చేసేందుకు సిద్ధంగా ఉంచాలన్నారు. దీనిలో ట్రైనీ ఐఎస్ శౌర్య పటేల్, సీపీవో వెంకటేశ్వర్లు, డీపీవో నారాయణ రెడ్డి, హౌసింగ్ పీడీ పేరయ్య, సచివాలయాల కో ఆర్డినేటర్ ఉషారాణి పాల్గొన్నారు.








చీమకుర్తిలో కేక్ కటింగ్‌లో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి


కనిగిరిలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బుర్రామధుసూదన్ యాదవ్

సంక్షేమ సంబరం

వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టి నాలుగేళ్లుపూర్తయిన సందర్భంగా మంగళవారం ఆ పార్టీ నేతలు జిల్లా వ్యాప్తంగా సంబరాలు నిర్వహించారు. కేక్ కటింగ్‌లు, సేవా కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించడంతోపాటు సీఎం వైఎస్ జగన్ పాలనను నేతలు కొనియాడారు.

- సాక్షి నెట్‌వర్క్


గిద్దలూరులో పార్టీ నేతలతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు


కొనకనమిట్లలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి


దర్శిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

నాలుగేళ్లలో జనరంజక పాలన


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

- ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు
- 2024 ఎన్నికల్లో మరోమారు జగనన్నను సీఎం చేద్దాం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు: ' జగనన్న నాలుగేళ్ల పాలన స్వర్ణమయం. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో లబ్ధి పొందని కుటుంబం లేదని' మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి బాలినేని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్మన్ సింగరాజు మీనాకుమారి తదితరులతో కలిసి వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలలో 90 శాతానికి పైగా తొలి ఏడాదిలోనే నెరవేర్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పేద, బడుగు వర్గాలకు అండగా ఉంటూ సంక్షేమ పథకాలు అందించారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు కూడా వేగంగా జరుగుతున్నాయని, ఒక్క ఒంగోలు నగరపాలక సంస్థకే రూ.551 కోట్లను ముఖ్యమంత్రి కేటాయించారని, త్వరలోనే 25 వేల మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసి ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫ్లెక్సీలు వేస్తే ఇక్కడ మాత్రమే ఎందుకు జనసేన కార్యకర్తలు వాటిని ధ్వంసం చేయడం సరికాదన్నారు. 2014లో 600 హామీలు ఇచ్చిన చంద్రబాబు ఒక్కటీ అమలు చేయకుండా గద్దె దిగారన్నారు. నేడు మళ్లీ అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ ఒంగోలు నియోజకవర్గంలో వాసన్న నేతృత్వంలో 8 అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానాన్ని గెలుచుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అంకితమిద్దామని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ వైఎస్సార్ 108, 104, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలను తీసుకువస్తే చంద్రబాబు వాటికి మంగళం పాడారని, కానీ సీఎం జగన్ ఆ పథకాలకు మళ్లీ ప్రాణం పోసి ఎన్నో జీవితాలకు అండగా నిలిచారన్నారు. చంద్రబాబు హయాంలో ఎన్నో పాఠశాలలు మూతపడ్డాయని, నేడు కార్పొరేట్‌ను తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలలను జగన్ తీర్చిదిద్దారని కొనియాడారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్ సింగరాజు మీనా వెంకట్రావు, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు, కటారి శంకర్, గంటా రామానాయుడు, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, మేదర కార్పొరేషన్ చైర్మన్ కేతా లలిత నాంచారమ్మ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురిణి ప్రభావతి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్, సాంస్కృతిక విభాగం, మహిళా విభాగం రీజినల్ కోఆర్డినేటర్లు బొట్ల సుబ్బారావు, బడుగు ఇందిర, నాయకులు సుతారం శ్రీనివాసులు, బైరెడ్డి అరుణ, చింతగుంట్ల సువర్ణ, రాజేశ్వరి, భట్రాజు కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

- కుంటలో పడి మరణించినట్లు అనుమానం

మద్దిపాడు: యువకుడి అదృశ్యం మద్దిపాడు మండలం గుండ్లాపల్లి గ్రామంలో కలకలం రేపింది. వివరాలు.. గ్రామ వలంటీర్‌గా పనిచేస్తున్న కొప్పోలు శ్రీనివాసరావు(36) మంగళవారం ఉదయం తాను ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు కుమారుడి ఆచూకీ కోసం వెతకడం ప్రారంభించారు. ఎస్సీ కాలనీ సమీపంలోని పెద్దకుంట వద్ద చెప్పులు, కళ్లజోడు కనిపించడంతో తండ్రి అంకమ్మరావు తన కుమారునివే అని నిర్ధారించారు. సర్పంచ్ ఆంజనేయులు సమాచారంతో ఎస్సై శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. కొలచనకోటకు చెందిన గజ ఈతగాళ్లను పిలిపించి మంగళవారం రాత్రి ప్రొద్దు పోయేవరకు వెతికినా జాడ తెలియలేదు.

లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

- డీఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మి

ఒంగోలు అర్బన్: ప్రైవేట్, ప్రభుత్వ స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మి హెచ్చరించారు. మంగళవారం డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో పీసీ అండ్ పీఎన్‌డీటీ జిల్లా స్థాయి సలహా మండలి సమావేశం నిర్వహించారు. డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ.. జిల్లాలో 156 స్కానింగ్ సెంటర్లలో 140 ప్రైవేటువని తెలిపారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ చేయబోమని బోర్డు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. స్కానింగ్ రిపోర్టులను విధిగా వెబ్ పోర్టల్లో నమోదు చేయాలని ఆదేశించారు. జీజీహెచ్ ప్రసూతి విభాగం హెచ్‌ఓడీ సంధ్యారాణి, ఎన్‌జీఓ గౌతమి, వైద్య ప్రతినిధి రమాదేవి, ఐఎంఏ అధ్యక్షుడు రవి, దుర్గాప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగనన్న పాలన స్వర్ణయుగం


కేక్ కట్ చేస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

యర్రగొండపాలెం: నాలుగేళ్ల జగనన్న పాలన స్వర్ణయుగమని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం యర్రగొండపాలెంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమం, అభివృద్ధి మన రాష్ట్రంలో జరిగిందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు. గత టీడీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని సంక్షోభంలో నెట్టిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు తన హయాంలో ఒక్క హామీని నెరవేర్చలేకపోయారని విమర్శించారు. అందుకే 2019 ఎన్నికల్లో ప్రజలు టీడీపీని బంగాళాఖాతంలో కలిపారని, 2024 ఎన్నికల్లోనూ టీడీపీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ముందుగా మార్కాపురం రోడ్డులోని మంత్రి సురేష్ నివాసం నుంచి మోటారు బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీలో మంత్రి మోటార్ బైక్‌ను స్వయంగా నడిపి యువతలో నూతనోత్సవాన్ని నింపారు. ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా బస్టాండ్ సెంటర్‌కు చేరుకొని అక్కడ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి రాజీవ్ అతిథి గృహం వద్ద కేక్ కట్‌చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, పెద్దారవీడు మండల ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, జెడ్పీటీసీలు చేదూరి విజయభాస్కర్, యేరువ చలమారెడ్డి, వాగ్యానాయక్, పీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ మూడమంచు బాలగురవయ్య, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు కె.ఓబుల్‌రెడ్డి, బీవీ సుబ్బారెడ్డి, సింగారెడ్డి పోలిరెడ్డి, పి.కృష్ణారెడ్డి, గంటా వెంకటరమణారెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాష, మండల సభ్యుడు విజయకుమార్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రాచగొర్ల పిచ్చయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాములునాయక్, మాజీ ఎంపీపీలు ఎం.సుబ్బారెడ్డి, ఆళ్ల ఆంజనేయరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మేడగం వెంకటరెడ్డి, సర్పంచ్‌లు అరుణాబాయి, సుబ్బారెడ్డి, పవన్‌కుమార్, వెంకిరెడ్డి, ఏకుల ముసలారెడ్డి, కందూరి కాశీవిశ్వనాథ్, పబ్బిశెట్టి శ్రీనివాస్, ఎం.సుబ్బారావు, ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మృత్యు 'వీచిక'


సంఘటనా స్థలంలో తీవ్ర గాయాలతో రజనీకాంత్, అనేష్


నుజ్జునుజ్జయిన మోటారుసైకిల్

- గాలి దుమారానికి కంట్లో దుమ్ము పడటంతో అదుపుతప్పిన బైక్
- ఇసుక లారీని ఢీకొట్టడంతో ఇద్దరు బాలురకు తీవ్ర గాయాలు
- ఆస్పత్రికి తరలిస్తుండగా పది నిమిషాల వ్యవధిలో స్నేహితులిద్దరూ మృతి
- పెద్దారవీడులో విషాద ఛాయలు


లక్కాకుల రజనీకాంత్(ఫైల్)


కాయకాకుల అనేష్(ఫైల్)

పెద్దారవీడు: మోటారు సైకిల్ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఇసుక లారీని ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన ఇద్దరు చిన్నారులు మృత్యువాతపడ్డారు. ఈ విషాద ఘటన పెద్దారవీడు సమీపంలో అంకాలమ్మ దేవాలయం మూలమలుపు వద్ద మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. పెద్దారవీడుకు చెందిన లక్కాకుల రజనీకాంత్(14) తన తల్లి మల్లీశ్వరి సూచన మేరకు రామాయపాలెంలోని అమ్మమ్మ ఇంటి నుంచి బియ్యం తీసుకొచ్చేందుకు బైక్‌పై బయలుదేరాడు. స్నేహితుడు కాయకాకుల అనేష్(14)ను తోడుగా రమ్మని తన వెంట తీసుకెళ్లాడు. ఇద్దరు చిన్నారులు తిరిగి వస్తున్న క్రమంలో ఈదురుగాలులు వీయడంతో రజనీకాంత్ కళ్లలో దుమ్ముపడింది. దీంతో బైక్ అదుపుతప్పి మార్కాపురం నుంచి దోర్నాల వెళ్తున్న ఇసుక లారీని ఢీకొట్టింది. రజనీకాంత్, అనేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్పృహతప్పి రోడ్డుపై పడి ఉన్నారు. స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించడంతో 10 నిమిషాల్లోనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం వేర్వేరు అంబులెన్స్‌లో గుంటూరు తరలిస్తుండగా మార్గమధ్యంలో వినుకొండ సమీపంలో 10 నిమిషాల వ్యవధిలోనే స్నేహితులిద్దరూ మృతి చెందారు. రజనీకాంత్ మార్కాపురంలో శ్రీచైతన్య టెక్నో స్కూల్లో 8వ తరగతి, అనేష్ పెద్దారవీడు జెడ్పీ హైస్కూల్లో 9వ తరగతి పూర్తి చేశారు. ఇద్దరు చిన్నారుల మృతితో పెద్దారవీడులో విషాదఛాయలు అలుముకున్నాయి. రజనీకాంత్ తల్లిదండ్రులు సుబ్బారావు, మల్లేశ్వరి, అనేష్ తల్లిదండ్రులు గంగరాజు, రంగలక్ష్మమ్మ కన్నీరుమున్నీరయ్యారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై పులి రాజేష్ పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా లారీని సంఘటనా స్థలంలో వదిలేసి డ్రైవర్, క్లీనర్ పరారయ్యారు.

పిడుగుపాటుకు ఇద్దరు మృతి

చీమకుర్తి/నాగులుప్పలపాడు: ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురుస్తున్న సమయంలో ఒక్కసారిగా పిడుగులు పడటంతో వేర్వేరు చోట్ల ఇద్దరు మృత్యువాతపడ్డారు. మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు సంభవించి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఒంగోలు నగరంలోని 43వ డివిజన్ గణపతి నగర్ సమీపంలో చెట్టు కింద ఉన్న మేకల కాపరి పులి రాము(54) పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. 4 మేకలు, పెంపుడు కుక్క కూడా చనిపోయాయి. ఈ మేరకు మృతుడి భార్య జయమ్మ స్థానిక వీఆర్‌ఓ సంజీవరావుకు సమాచారం ఇచ్చింది. రాము కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానిక కార్పొరేటర్ కండె రమణయాదవ్ రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

■ చదలవాడ ఎస్సీ కాలనీకి చెందిన ఎద్దు వెంకట రవణమ్మ(46) గొర్రెలు మేపేందుకు ఉప్పలపాడు పొలాలకు వెళ్లింది. వర్షం పడుతుండటంతో సమీపంలోని చెట్టు కిందకు వెళ్లగా అదే సమయంలో పిడుగుపడటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ జయలక్ష్మి తెలిపారు. ఘటనా స్థలాన్ని ఇన్‌చార్జి తహసీల్దార్‌తోపాటు ఎస్సై హరిబాబు పరిశీలించి, మృతదేహాన్ని పొలాల నుంచి బయటకు తీసుకొచ్చారు.


ఉప్పలపాడు వద్ద మృతి చెందిన వెంకట రమణమ్మ

మునిసిపల్ పరిపాలనా విభాగము,
ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్

నెం.306/2023-24 నుండి 307/2023-24 వరకు, తేది.30-05-2023

1.	మొత్తం పనుల సంఖ్య	: 2
2.	మొత్తం పనుల అంచనా విలువ	: రు.16.05 లక్షలు
3.	'ఇ'ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది	: 31.05.2023 సాయంత్రం 4.00గం. నుండి
4.	'ఇ'ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది	: 07.06.2023 సాయంత్రం 4.00గం.ల వరకు
5.	'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో ఆన్‌లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయము	: 07.06.2023 సాయంత్రం 4.15గం.ల వరకు
6.	ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము	: 07.06.2023 సాయంత్రం 4.30 గం.లకు

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా www.apeprocurement.gov.in
వివరములకు : 98499 06599
కమీషనర్, ఒంగోలు నగరపాలక సంస్థ

ఆధునిక సాంకేతికతతో వేగంగా దర్యాప్తు


ప్రశంస పత్రాలు పొందిన సెబ్ అధికారులు, సిబ్బందితో ఎస్పీ మలికా గర్గ్

- ఎస్‌ఈబీ అధికారులతో సమీక్షలో ఎస్పీ మలికా గర్గ్
- నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచన

ఒంగోలు టౌన్: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని దర్యాప్తులో వేగం పెంచాలని ఎస్పీ మలికా గర్గ్ సూచించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ సెబ్ పోలీసు స్టేషన్ల పరిధిలో నమోదైన గంజాయి, మాదక ద్రవ్యాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే అక్రమ మద్యంతోపాటు ఇసుక అక్రమ రవాణాపై సమీక్షించారు. నాటుసారా నిర్మూలనకు చేపట్టిన చర్యలు, బైండోవర్ కేసుల నమోదు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్ కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని, కోర్టులో బలమైన సాక్ష్యాలతో చార్జిషీట్లు దాఖలు చేయాలని చెప్పారు. ముద్దాయిలకు శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. మాదక ద్రవ్యాలను సరఫరా చేసే వారితో సంబంధాలు కలిగిన వారిని, మాదక ద్రవ్యాలు సేవించే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా లో గంజాయి తదితర మాదక ద్రవ్యాల వ్యవస్థీకృత నేర వ్యవస్థల మూలాలను పెకిలించాలని, గంజాయి రవాణా చేసినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాటుసారా తయారీ, విక్రయ కేంద్రాలపై నిరంతర నిఘా పెట్టాలన్నారు. పోలీసులు, సెబ్ అధికారులు సమన్వయంతో దాడులు నిర్వహించాలని సూచించారు.

మహిళా పోలీసుల ద్వారా సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు అక్రమ మార్గాల్లో మద్యం రవాణాను అరికట్టేందుకు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. నాటుసారా వ్యాపారాన్ని విడనాడిన కుటుంబాల జీవనోపాధి కోసం ప్రభుత్వం నుంచి రుణ సదుపాయం కల్పించాలని సూచించారు. విధి నిర్వాహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు, సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ సెబ్ కమిషనర్ జారీ చేసిన ప్రశంస పత్రాలను అందజేశారు. సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ అంకితా సురాన, ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, సెబ్ ఈఎస్ ఎ.ఆవులయ్య, ఎస్బీ డీఎస్పీ బి.మరియదాసు, సెబ్ అధికారులు ఎం.సుధీర్ కుమార్, ఎ.శ్రీనివాస నాయుడు, సెబ్ ట్రైనీ డీఎస్పీ సుబ్రహ్మణ్యం, సీఐ వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి


శ్రీదేవి(ఫైల్)

చీమకుర్తి: షార్ట్ సర్క్యూట్‌తో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ మంగళవారం ఉదయం మృతి చెందింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం...దొంతు శ్రీదేవి(47) ఒంగోలు జిల్లా పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తుంది. చీమకుర్తిలోని తహసీల్దార్ కార్యాలయం రోడ్డులోని చింతగింజల బజార్‌లో నివాసముంటుంది. రెండు రోజుల క్రితం రాత్రి 2 గంటల సమయంలో హైఓల్టేజీ కరెంటు రావడంతో ఇంటి నిండా పొగలు వ్యాపించాయి. ఇంట్లో శ్రీదేవి, కుమారుడు సాయితేజ నిద్ర మత్తులో ఉన్నారు. హైఓల్టేజీ కారణంగా చుట్టుపక్కల ఇళ్లల్లో కూడా ఫ్యాన్‌లు కాలిపోవడంతో చుట్టు పక్కల వారు ఉక్కపోతకు బయటకు వచ్చారు. అదే సమయంలో శ్రీదేవి ఇంటి నుంచి బయటకు పొగలు రావడాన్ని స్థానికులు ఇంటి గేటు దూకి బెడ్‌రూమ్ కిటికీ అద్దాలు పగలకొట్టి కేకలు వేశారు. అప్పటికే శ్రీదేవి స్పృహ తప్పి పడిపోయింది. వెంటనే శ్రీదేవి, ఆమె కుమారుడిని ఒంగోలు ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. శ్రీదేవి ఊపిరితిత్తుల్లోకి పొగ ఎక్కువగా పోవడంతో కోమాలోకి వెళ్లింది. రెండు రోజుల చికిత్స అనంతరం మంగళవారం ఉదయం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సాయితేజ ప్రాణానికి ప్రమాదం లేదని డాక్టర్లు చెప్పినట్లు బంధువులు తెలిపారు. నాలుగేళ్ల క్రితం శ్రీదేవి భర్త దొంతు వెంకట సుబ్బారావు క్యాన్సర్‌తో మృతి చెందటంతో కుటుంబం కోలుకోలేని పరిస్థితి ఏర్పడింది. శ్రీదేవికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ఉచిత శిక్షణతో కూడిన ఉపాధి
■DDUGKY పథకం ద్వారా జిల్లాలలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు 5 నెలల కాలవ్యవధిలో కంప్యూటర్ హార్డ్‌వేర్ మరియు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కోర్సులలో ఉచిత శిక్షణ వసతితో కూడిన ఉపాధి కల్పించబడును. సంప్ర: 7013665112, 9059160549. [C-785768]

PARAMEDICAL
■B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1423]

Services

GOLD FINANCE
■బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) సం॥ ✆ 96590 57777. [O-786080]

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781976]

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521 [B-2401]

GEMS & JEWELLERY
■జ్యోతి జ్యువెలర్స్ : 91.6 KDM బంగారు నగలు (రాళ్ళ గాజులు, వడ్రాణాలు, చైన్స్) తయారు చేసి ఇవ్వబడును. సిద్ధాంత రీత్యా రత్నాలు నిర్ణయించి ఇవ్వబడును. హైక్లాస్ జాతిరత్నాలు లభించును. భూపతి వారి వీధి, గాంధీరోడ్, ఒంగోలు. ✆ 94403 88663, 94404 69179 [O-787200]

Wanted

■ మార్టూరు శ్రీ శారదానికేతన్ పబ్లిక్ స్కూల్ నందు M.SC, B.Ed Maths-1 M.A. B.Ed English-2 Child Psychologist-1 (పార్ట్‌టైమ్) లేడి వార్డెన్-1 కావలెను. ✆ 85001 44199. [O-787215]

■ప్రకాశం జిల్లా ఒంగోలులో నారాయణ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది M/F కావలెను. అర్హత: 10th - ఇంటర్ జీతం+కమీషన్, భోజనం, వసతి కల్పించబడును. ✆ 63046 42825, 77807 51944. [O-786083]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

■ఒంగోలు మంగమూరు రోడ్డులోని గాంధీ పబ్లిక్ స్కూలు నందు 1st to 10th వరకు అన్ని సబ్జెక్టులు బోధించుటకు అనుభవం కలిగిన Male టీచర్లు కావలెను. సంప్ర॥ ✆ 93904 10032 [OA-880]

■రాఘవఆటోఫైనాన్షియర్స్‌నందుఅద్దంకి, పొదిలి, చీరాల, కందుకూరు, మార్కాపురం, ఒంగోలు నందు బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ మరియు ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ✆ 91540 67709, 91540 20138. [OA-881]

■ఒంగోలు మంగమూరు రోడ్డులోని నారాయణ పబ్లిక్ స్కూలు నందు 8th నుండి 10th వరకు ఇంగ్లీష్, మ్యాథ్స్ బోధించుటకు టీచర్లు కావలెను. సంప్ర॥ ✆ 98491 83364. [OA-879]

■కాంతి ఐస్ క్రీమ్స్ నందు పనిచేయుటకు బాయ్స్/గర్ల్స్ కావలెను. పార్ట్‌టైమ్/ఫుల్ టైమ్ కలదు. ఒంగోలు టౌన్‌లోకల్ వారు సంప్ర॥ ✆ 92475 80211. [O-785236]

■అర్జంటుగా సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్ కావలెను. రూం ఫ్రీ జీతం 16వేలు తక్కువ రేటులో భోజనం ✆ 99121 75596, 90521 24024. [O-787214]

■ సంపన్నుల ఇళ్ల వద్దే ఉంటూ వృద్ధులను, బెడ్ పేషెంట్స్‌ను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. శాలరీ:14-20K, వసతి + భోజనం, VJA ✆ 94942 25282, 72070 72559 [B-085]

■ఫ్రాంచైజ్ ఆఫర్ (పెట్టుబడి లేదు) మార్కెటింగ్ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి మాత్రమే ఫ్రాంచైజ్ ఇవ్వబడును. Mega Group Man Power & Security. Cont: 7032610569, 7093125169. [NA-5635]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం॥ 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786378]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజీలు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221307]

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 7989951063 [G-786373]

■ MS కంపెనీ నందు ఇంటి నుంచి పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ వర్క్ చేయుటకు టెలికాలర్స్ కావలెను. మేల్/ఫీమేల్, Qly: 10th, జీతం: 16,000-18,000. ఫోన్: 9010034405, 8008860389. [HA-233]

■Wanted Teachers M/F to Teach Nursary to 7th for all Subjects, PET & Incharge Teachers. Sri Krishna Sai High School, Pernamitta. ✆ 94402 09452 [O-785235]

■Wanted Degree Lecturers: English Computer Science Commerce. Qualified & Intrested Persons Contact : ✆ 83741 14762. [O-785237]

■Wanted For Teaching CBSE Syllabus Primary Maths, Min 2 years experience, Spoken English is must. High School Xth Mathematics, Physics, Computers & Wardens / Ayas. Nalanda CBSE School, Gayatri Nagar, Kavali. Cont: 99498 49758. [N-1189504]

వివరాలకు సంప్రదించండి :
క్లాసిఫైడ్స్ :
ఒంగోలు
90102 02856
90102 02762